- తల్లిదండ్రులు ఓటేస్తే పిల్లలకు అదనపు మార్కులు!
- పర్యావరణవేత్తలకు యూఏఈ బ్లూ రెసిడెన్సీ వీసా
- 2050 నాటికి ఆయుర్దాయంలో పెరుగుదల
- భారత విద్యార్థులకు 'కెనడా పాలసీ' ముప్పు!
- బీజేపీ హైరానా.. హర్యానాలో ఎదురీత

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



శనివారం SATURDAY 18.5.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12 + 4 Pages: 12 + 4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 344 ‖ వెల (Price) రూ.6.50 | దశమి

శనివారం, సూర్యోదయం: 5-43, సూర్యాస్తమయం: 6-42. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం శుక్ల పక్షం తిథి: దశమి ఉదయం 11-23 వరకు, తదుపరి ఏకాదశి. నక్షత్రం: ఉత్తరఫల్గుణి రాత్రి 12-23 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 8-58 నుంచి ఉదయం 10-35 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 5-44 నుంచి ఉదయం 7-27 వరకు. అమృతకాలం: సాయంత్రం 4-15 నుంచి సాయంత్రం 6-04 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




ములుగు జిల్లా జంగాలపల్లిలో శుక్రవారం కురిసిన వర్షానికి సుమారు 30 మంది రైతులకు చెందిన 3వేల క్వింటాళ్ల ధాన్యం తడిసిముద్దయ్యింది. కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్న ఓ రైతు.



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం) మార్కెట్లో 40 రోజులుగా ధాన్యం కాంటా వేయకపోవడంతో ఆగ్రహం వ్యక్తంచేస్తూ శుక్రవారం మోత్కూర్ — భువనగిరి రహదారిపై రాస్తారోకో చేస్తున్న రైతులు

# వడ్లు ఇక్కడ..మంత్రి ఎక్కడ?

రెండు నెలలుగా రాష్ట్రంలో వానలు పడుతూనే ఉన్నాయి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు కొద్ది రోజులు ఎన్నికలంటూ తిరిగారు. అప్పుడు కూడా రైతుల్ని పరామర్శించింది బీఆర్ఎస్ మాత్రమే. ఇప్పుడు ఎన్నికలైపోయినయ్. రైతు గోస మాత్రం తీరలేదు. రోడ్డెక్కని రోజు లేదు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాసిపోసి ఉన్నాయి. వానలకు తడవడం.. అయినంక ఆరబెట్టుకోవడం.. రైతులకు ఇదే తండ్లాట. తడిసిన ధాన్యంతో వారు ఆందోళనకు దిగుతున్నా ప్రభుత్వం నుంచి ఉలుకూ పలుకూ లేదు. సమీక్షల్లేవు. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ ఎక్కడున్నారో తెలియదు. వడ్ల కొనుగోళ్లపై బాధ్యత తీసుకునేవారు లేరు. కొంటామని భరోసా ఇచ్చేవాళ్లూ లేరు.

## కల్లాల్లో ధాన్యం.. రైతు కండ్లల్లో దైన్యం.. రాష్ట్రంలో మందకొడిగా కొనుగోళ్లు

## ధాన్యం తడిసి నష్టపోతున్న రైతులు.. పత్తాలేని పౌరసరఫరాలశాఖ మంత్రి

## సమీక్షల్లేవ్.. అధికార్లకు ఆదేశాల్లేవ్.. ఉన్నరా? లేరా? అన్నట్టు ఉత్తమ్ తీరు



హైదరాబాద్, మే 17 (నమస్తే తెలంగాణ): కల్లాల్లోనే రోజుల తరబడి ధాన్యం.. కాంటా వేసేటోడు.. లోడు ఎత్తేటోడు లేడు.. ఎక్కడైనా కొనుగోలు చేస్తే ఆ ధాన్యాన్ని మిల్లుకు పంపినోడు లేడు.. ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీసినోడు లేడు.. అధికారులను ప్రశ్నించి, పరుగు పెట్టించాల్సిన మంత్రివర్యులు కూడా పత్తా లేరు. సమీక్ష పెట్టింది లేదు.. ఇదేమని అడిగిన దాఖలా లేదు. ఇదీ రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఉదాసీనత. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా కల్లాల్లో ఎక్కడికక్కడ ధాన్యం పోయింది. కురుస్తున్న వర్షాలతో ధాన్యం తడిసి రైతుల కళ్లల్లో ఏమీ చేయలేని దైన్యం కనిపిస్తున్నది. బోనస్ సంగతేమో కానీ ఉన్న ధాన్యాన్ని కూడా ప్రభుత్వం సకాలంలో కొనడంలేదని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సత్వరమే మద్దతు ధరతో తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రంలో ఈ యాసంగిలో దాదాపు 75.40 లక్షల టన్నుల ధాన్యం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ధాన్యం 10వ పేజీలో

## వడ్లు వర్షార్పణం

- పలు జిల్లాల్లో ఈదురుగాలులతో భారీ వాన
- విరిగిన విద్యుత్తు స్తంభాలు.. చీకట్లో పల్లెలు
- పొంగినవాగులు.. గ్రామాలకు రాస్తా బంద్
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిముద్దయిన వడ్లు
- సర్కారు ఆదుకోవాలని రోడ్డెక్కిన అన్నదాత
- మిగిలిన ధాన్యం వెంటనే సేకరించండి
- రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోండి
- వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ ఆదేశం › 2

## ఐదు రోజులు భారీ వర్షాలు

పలు జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలర్ట్ › 5

# పంచాయతీలకు నిధుల్లేవ్..

## పైసా విదల్చని కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆర్థిక సంఘం నిధులకు మంగళం

## పల్లెలకు ప్రభుత్వం మొండిచేయి.. భారంగా తాగునీటి నిర్వహణ

## సిబ్బందికి జీతాలివ్వలేని దుస్థితి.. అప్పు తెచ్చి పనులు చేస్తున్న పీఎస్‌లు

హైదరాబాద్, మే 17 (నమస్తే తెలంగాణ): గ్రామ పంచాయతీలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొండిచేయి చూపుతున్నది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పంచాయతీలకు పైసా నిధులు విదల్చలేదు. దీంతో గ్రామపంచాయతీ అభివృద్ధి పనులు పడకేశాయి. కనీసం పారిశుద్ధ్య సిబ్బందికి కొన్ని నెలలుగా వేతనాలు ఇవ్వలేని దుస్థితికి పంచాయతీలు చేరాయి. వేతనాలు అందక చిన్న ఉద్యోగులు అలమటిస్తున్నారు. ఒక వైపు పాలకవర్గాలు లేక, ఇంకోవైపు నిధులు లేక పంచాయతీలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. గతంలో ప్రభుత్వం నెలకు రూ.230 కోట్ల చొప్పున పంచాయతీలకు నిధులు విడుదల చేసేది. గ్రామ పంచాయతీలను దేశానికి 3వ పేజీలో







చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో సిరిసిల్ల జిల్లా కోళ్లమద్ది పంచాయతీ ఆఫీసుకు తాళమేసి నిరసన తెలుపుతున్న తాజా మాజీ సర్పంచ్ కేశవరావు

## నేడు క్యాబినెట్ సమావేశం › 5

## నిందితుల జాబితాలో కేజ్రీవాల్, ఆప్

తాజా చార్జిషీట్‌లో పేర్కొన్న ఈడీ › 7



## ఓటేయడంలో పురుషులే ముందు

లోక్‌సభ పోలింగ్‌లో మహిళల ఓట్లకన్నా 0.78% అధికం › 8



## సీ'రియల్' ట్విస్ట్

టీవీ నటుడు చందు ఆత్మహత్య

గతవారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పవిత్ర జయరాంతో ఆరేండ్లుగా సహజీవనం! › 8

## పీజీఈసెట్ వాయిదా › 9

జూన్ 10 నుంచి 13 వరకు సెట్ పరీక్షలు

- తాగండి.. ఊగండి.. ఖజానా నింపండి

# సర్కారు 'మందు'చూపు

- మత్తులో ముంచి ఆదాయం పెంచుకోవడమే లక్ష్యం
- మద్యం అమ్మకాలను ప్రోత్సహించేలా ప్రత్యేక రివ్యూలు
- అధికారంలోకి రాగానే అటకెక్కిన బెల్ట్‌షాపుల రద్దు హామీ
- ప్రజలు ఆందోళన చేస్తున్నా పట్టించుకోని ఎక్సైజ్ శాఖ
- నోరు మెదపని ఒక వర్గం మీడియా, సోషల్ మీడియా
- నాడు తాగుబోతులను తయారు చేస్తున్నారంటూ గగ్గోలు
- నేడు మందుబాబులపైనే ఆధారపడుతున్న ప్రభుత్వం

రాష్ట్ర ప్రభుత్వం మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తూ ఖజానా నింపుకుంటున్నది. తాగుబోతుల రాష్ట్రంగా తయారుచేస్తున్నది.

*- అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ సాగించిన ప్రచారం*

అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోగా రాష్ట్ర వ్యాప్తంగా బెల్ట్‌షాపులను రద్దు చేస్తాం.

*- కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ*

హైదరాబాద్, మే 17 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో బెల్ట్‌షాపుల రద్దుపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఐదు నెలలు గడుస్తున్నా నోరు మెదపడం లేదు. పైగా ఈ ఏడాది మద్యం అమ్మకాల ద్వారా గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.45 వేల కోట్ల మేరకు ఆదాయం పొందాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఈ మేరకు ఎక్సైజ్‌శాఖతో జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు దిశా నిర్దేశం చేసినట్టు సమాచారం. వాస్తవానికి తెలంగాణ 3వ పేజీలో






# టీచర్లపై లాఠీలా?

- నా జీవితంలో చూడలేదు.. ఈ ఘనత రేవంత్ సర్కార్‌దే
- ఉద్యోగుల డీఏపై మీనమేషాలా?
- క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోవాలి
- ప్రజలపై భారం వేస్తే సహించం
- ప్రజలకు అండగా పోరాడుతాం
- కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదు పన్నుల పాలన : దేవీప్రసాద్

హైదరాబాద్, మే 17 (నమస్తే తెలంగాణ): ఉద్యోగుల డీఏ అంశంపై శనివారం జరగనున్న రాష్ట్ర క్యాబినెట్ మీటింగ్‌లో నిర్ణయం తీసుకోవాలని బీఆర్ఎస్ నేత దేవీప్రసాద్ డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం మీనమేషాలు లెక్కపెట్టడం సరికాదని హితవు చెప్పారు. కేవలం ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తామంటూ మిగతా సమస్యలు పక్కన పెడుతున్నారని మండిపడ్డారు. ఉపాధ్యాయుల మీద లాఠీచార్జి చేసిన ఘనత రేవంత్ ప్రభుత్వానిదేనని విమర్శించారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 3వ పేజీలో

# స్థానికంలో బీసీ కోటా లేనట్టేనా!

## జూన్‌లో ఎన్నికలంటూ సీఎం రేవంత్ ప్రకటన

## ఇంకా నివేదిక సమర్పించని బీసీ కమిషన్

## కమిషన్ నిర్ధారిస్తేనే బీసీ రిజర్వేషన్లు అమలు

## లేదంటే ఎస్సీ, ఎస్టీలకే రిజర్వేషన్లు పరిమితం

## అన్నీ కలిపి 50% మించకూడదని షరతులు

## కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ అమలు అసాధ్యమేనా!

## బీసీలకు 42% రిజర్వేషన్ ఉత్త ముచ్చటే..!



హైదరాబాద్, మే17 (నమస్తే తెలంగాణ): స్థానిక సంస్థల ఎన్నికలు జూన్‌లో నిర్వహిస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల చేసిన ప్రకటన రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నది. ఇది బీసీ రిజర్వేషన్లకు ఎసరు పెట్టేలా ఉన్నదనే ఆందోళన ఆ సామాజిక వర్గం నేతల్లో వ్యక్తమవుతున్నది. బీసీ రిజర్వేషన్లకు ఎగనామం పెడితేనే జూన్‌లో ఎన్నికలు నిర్వహించడం సాధ్యమవుతుందని బీసీ నేతలు చెప్తున్నారు. కామారెడ్డి సభలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలు సంగతేమోకానీ ఉన్న రిజర్వేషన్లు కూడా పోయే దుస్థితి నెలకొన్నదని బీసీ నేతలు ఆందోళన చెందుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా కల్పిస్తుండగా, బీసీలకు నామమాత్రంగా ఆయా రాష్ట్రాలే కల్పిస్తున్నాయి. లాటరీ పద్ధతిలో, ర్యాండమ్‌గా బీసీలకు రిజర్వేషన్లను కల్పిస్తుండగా ప్రతిసారీ వాటిపై న్యాయవివాదాలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఓబీసీ రిజర్వేషన్లపై కర్ణాటకకు చెందిన కేఈ కృష్ణమూర్తి, మహారాష్ట్రకు చెందిన వికాస్‌రావు గవాళి కేసులో సుప్రీం కోర్టు ట్రిపుల్ టీ › 5వ పేజీలో



## కోటా పెంచాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

13 బీసీ సంఘాలు, 30 కుల సంఘాల డిమాండ్ › 5









# చెప్పలేము.. చెయ్యలేము.. నడిమిట్ల నరకం!

## సీఎం హుకుంలతో అధికారుల బెంబేలు

- హడావుడి నిర్ణయాలు.. ఆర్భాటపు ప్రకటనలు
- డెడ్‌లైన్లు విధించి అమలు చేయాలంటూ ఆదేశాలు
- సరైన కార్యాచరణ లేక బెడిసికొడుతున్న వ్యూహాలు
- తీవ్ర ఒత్తిడితో పలు విభాగాధిపతులు సతమతం
- ఆరోగ్యాలు పాడవుతున్నాయంటూ గగ్గోలు



అసలే పరిపాలనా అనుభవం లేదు..! దానికితోడు రాజకీయ కక్ష..! అలవిగాకపోయినా ఇచ్చిన హామీలు..! అమలు చేయాల్సిన అనివార్యత..! అమలు చేయలేని వైఫల్యం నుంచి తప్పించుకోవాలన్న ఆతృత! తప్పించుకోలేని అశక్తత..! అన్నీ తనకు తెలుసనే అతిశయం..! మంత్రివర్గ సహచరులనూ విశ్వాసంలోకి తీసుకోలేని అభద్రత.. వెరసి అధికార యంత్రాంగంపై అపరిమితమైన ఒత్తిడి! ఆర్భాటపు ప్రకటనలు.. హడావుడి నిర్ణయాల మధ్య అధికారులు సతమతమవుతున్నారు. పూటకో డెడ్‌లైన్‌తో విభాగాధిపతులు బెంబేలెత్తుతున్నారు. తమ అవగాహనకూ పైనుంచి ఆదేశాలకూ మధ్య పొంతన కుదరక గందరగోళపడుతున్నారు. అట్లా కాదని చెప్పలేక.. అలా అని అమలు చేయలేక.. నడిమిట్ల నలిగిపోతున్నారు.

హైదరాబాద్, మే 17 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరుతో వివిధ శాఖల అధికారులు అభద్రతాభావంతో సతమతం అవుతున్నట్టు సచివాలయ వర్గాలు చెప్తున్నాయి. భవిష్యత్తును అంచనా వేయకుండా దూకుడుగా నిర్ణయాలు తీసుకోవడం, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సాధ్యాసాధ్యాలు అంచనా వేయకుండా ఆర్భాటంగా ప్రకటించడం, తానే డెడ్‌లైన్లు పెట్టి ఆలోగా అన్నీ జరిగిపోవాలని ఆదేశించడం వంటి పరిణామాలతో విభాగాధిపతుల నుంచి కిందిస్థాయి అధికారుల వరకు అందరూ తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నట్టు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ విషయం ముఖ్యమంత్రికి ఎలా చెప్పాలో తెలియక తర్జనభర్జన పడుతున్నారు. ప్రతిపక్షంలో 5వ పేజీలో